క్లుప్తంగా

ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి



ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వైద్యులను, సిబ్బందిని నియమించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు అన్నారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను నాయకులు సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో అరకొర వైద్యం అందుతుందని, వైద్య పరికరాలు, బెడ్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఇక్కడ 100 పడకల ఆస్పత్రి భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, హనుమంతు, అంజనేయులు, రమేష్, మురళి పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



పాన్‌గల్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సోమవారం గ్రంథాలయ జిల్లా సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్‌ను ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని ఎంఈఓ చైర్మన్‌కు విన్నవించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఐరన్ సిరప్‌లతో ప్రయోజనం



వీపనగండ్ల: పసిపిల్లలకు ఐరన్ సిరప్‌లు తాగించడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మండల కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పసిపిల్లలకు ఐరన్ సిరప్‌లు అందజేశారు. వారంలో రెండు రోజులు ఈ సిరప్ పసిపిల్లలకు వేస్తామని, చిన్నారుల తల్లిదండ్రులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, మహేశ్వరి, ఆశవర్కర్ రాధ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



వీపనగండ్ల: వృద్ధులు చలి తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి సోమవారం వల్లభాపురం గ్రామంలో పలువురు వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పలువురిని గుర్తించి వారికి దుప్పట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల రవీందర్‌రెడ్డి, గట్టయ్య పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీపనగండ్ల: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, మరో జేసీబీని అదుపులోకి తీసుకుని కేసును నమోదు చేసినట్లు ఎస్‌ఐ రాణి తెలిపారు. తూంకుంట వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని ట్రాక్టర్ డ్రైవర్లు మౌలాలి, బాలరాజు, స్వామి, మంగదొడ్డి శేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. మండలంలో ఎలాంటి అక్రమ ఇసుక తరలింపునకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇసుక అవసరం ఉన్నవారు సంబంధిత అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

సమగ్ర సర్వే పూర్తి

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆత్మకూర్ మండలంలో పూర్తయినట్లు మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్‌పాష, ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి, కమిషనర్ శశిధర్ అన్నారు. ఆత్మకూర్ మండలంలోని 13 గ్రామపంచాయితీలల్లో 6,214 కుటుంబాల వివరాలు, మున్సిపాలిటీలోని 3,415 కుటుంబాల వివరాలు నమోదు చేసామన్నారు. మూడురోజులుగా స్థానిక ఎంపీడీఓ, ఈజీఎస్ కార్యాలయాల్లో నమోదు చేసిన వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేపడుతున్నామని ఇప్పటి వరకు 350 ఎంట్రీ చేశామన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



కొత్తకోటలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ చెన్నమ్మ

ఆత్మకూర్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ చాంద్ పాష, ఎంపీడీఓ శ్రీరాంరెడ్డి, ఎంఈఓ బాలరాజు అన్నారు. సోమవారం రాత్రి ఆత్మకూర్‌లోని బాలికల ఎస్సీ హాస్టల్, బాలుర ఎస్సీ హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీలు చేసి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టళ్ల ఆవరణ, వంటగది, తరగతి గదులు, ఆహారపదార్థాలు, కూరగాయలను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యార్థులతోకలసి భోజనం చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఖిల్లాఘనపురం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని మండల విద్యాధికారి జయశంకర్, నోడల్ అధికారి లక్ష్మీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని ఎమ్మార్సీ వద్ద అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కలెక్టర్ ఆదేశం మేరకు ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళిదాస్, ఆయా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: రెసిడెన్షియల్, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కొత్తకోట ఎంపీడీఓ చెన్నమ్మ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను, కానాయపల్లి గ్రామ శివారులో గల మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనాన్ని, కూరగాయలను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కూరగాయలు, భోజనం నాణ్యవంతంగా ఉండాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు ఉంటాయని నిర్వాహకులను హెచ్చరించారు.

వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాలలో..

కొత్తకోట పట్టణ శివారులో గల వీపనగండ్ల ఎస్సీ గురుకుల బాలుర పాఠశాలను వీపనగండ్ల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ లక్ష్మప్ప సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూంను పరిశీలించడంతో పాటు కూరగాయలు, బియ్యం, పప్పు ఇతర వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ సాయిరెడ్డి ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

మదనాపురం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని, లేకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ షేక్ ఫరూక్ హుస్సేన్ హెచ్చరించారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో జరిగిన ప్రధాన ఉపాధ్యాయులు, వంట నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. వంట ఏజెన్సీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ తదితర వాటిని సమావేశంలో చదివి వినిపించారు. మెను పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. ఏజెన్సీ అమలు పరిచే మెనూను ప్రధాన ఉపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మద్దిలేటి, లక్ష్మీనారాయణ గుప్త, ఇన్‌చార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు వీరేశం, ఎమ్మార్పీలు తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో మాట్లాడుతున్న ఎంఈఓ



ఆత్మకూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో..



వీపనగండ్ల ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో..

'బడుగులకు సంక్షేమ ఫలాలు అందాలి'



ధర్నా చేస్తున్న ధర్మసమాజ్ పార్టీ నాయకులు

వనపర్తి టౌన్: అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం ఉపాధి ఎకరం సాగునీటి భూమి, నాలుగు గదుల ఇల్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ అన్నారు. ధర్మసామాజ్ పార్టీ యుద్ధ ధర్నా కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబేద్కర్ చౌక్ నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మూడున్నర కోట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదల ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని, లేని పక్షంలో ధర్మసమాజ్ పార్టీ అన్ని వర్గాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, కుర్మయ్య, అశోక్, ఎల్లస్వామి, నత్తి సుధాకర్, ఈశ్వర్, లక్ష్మణ్, తరుణ్, కిరణ్ తదతరులు ఉన్నారు.

జానపద నృత్య ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం వరప్రసాద్‌రావు, ఉపాధ్యాయ బృందం

కొత్తకోట రూరల్: జానపద నృత్య ప్రదర్శనలో పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల, మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయి మొదటి బహుమతి సాధించినట్లు హెచ్‌ఎం వరప్రసాద్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించిన 'బాలల వైజ్ఞానిక ప్రదర్శన' కనులపండువగా నిర్వహించారన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా.. మద్దిగట్ల, మోజర్ల పాఠశాల విద్యార్థులు 'కరెంటు ఆదా' అనే అంశంలో వైజ్ఞానిక నమూనాను ప్రదర్శించడంతో పాటు 'సాంస్కృతిక జానపద నృత్య ప్రదర్శన' చేశారన్నారు. మొదటి బహుమతిని తెలంగాణ ప్లానింగ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి చేతుల మీదుగా జీహెచ్‌ఎం వరప్రసాద్‌రావు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రణధీర్, వెంకటస్వామి, గద్వాల కృష్ణ, వెంకటస్వామి, మధుసూదన్, వెంకటస్వామి, వెంకటస్వామి, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



పెద్దగూడెం కొనుగోలు కేంద్రంలో రైతులకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరాచారి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పెద్దగూడెంలో సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ నెల 26న వనపర్తి కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. రైతులు పడించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు వెంకటేష్, శంకరయ్య, నరసింహ, శ్రీనివాసులు, నారాయణమ్మ, బాలరాజు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కోరారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, టీయూసీఐ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. 18 డిమాండ్ల సాధన కోసం, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వీపనగండ్ల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, సంఘటిత ఉద్యమాల ద్వారా వాటిని వ్యతిరేకిద్దామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవరణలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సోమవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. కార్యక్రమంలో వెంకటస్వామి, వెంకటయ్య, శ్రీను, మద్దిలేటి, కృష్ణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మికులు రాజు, నాగన్న, సుగ్రీవుడు, తిరుపతయ్య, చందూ, గోపి పాల్గొన్నారు.

అయ్యప్ప అన్నదాన సత్రం ప్రారంభం



హోమం చేస్తున్న దీక్షాపరులు, నిర్వాహకులు

ఆత్మకూర్: హరిహరపుత్ర అయ్యప్పస్వామి నూతన అలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి సంపూర్ణంగా సహకరించాలని మాజీ ఎంపీపీ, ఎంవీ రామన్‌స్కూల్ అధినేత డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, గాడి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం స్థానిక అయ్యప్పకాలనీలో రూ. 3 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయంలో కింది భాగంలో నిర్మాణ పనులు పూర్తవ్వడంతో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన సత్రాన్ని ప్రారంభించారు. అయ్యప్ప మాలధారులకు నిత్య అన్నదానం (భిక్ష) కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నిర్మాణ పనులు తుది దశకు చేరాయని, నిర్మాణానికి ఇదివరకే రూ.2.30 కోట్లు ఖర్చయ్యిందని ఇంకా రూ.70 లక్షల నిధులను విరాళాల రూపంలో అందిస్తే పనులు త్వరగా పూర్తవుతాయని వివరించారు. డిసెంబర్ రెండో వారంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాడి అరుణదేవి, గురుస్వాములు ఎస్టీడీ శ్రీను, మెకానిక్ శ్రీను, జిన్నారం శ్రీను, కూరగాయల రఘు, దివాకర్, భరత్, తోట రవి, అనిల్, గోవర్ధన్, ఎల్లయ్య, కొత్త బోయ శేఖర్ తదితరులు ఉన్నారు.

నాసిరకంగా బీటీ రోడ్డు మరమ్మతులు



నాసిరకం మరమ్మతు పనులు చూపిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

అమరచింత: మండలంలోని కొంకన్‌వానిపల్లి నుంచి అమరచింత నాగల్‌కడ్మూర్ ఎక్స్‌రోడ్ వరకు కొనసాగుతున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ అన్నారు. ఏడు కిలోమీటర్ల మేరకు రూ.9 లక్షలతో చేపడుతున్న రహదారి ప్యాచ్ వర్క్‌లను సదరు కాంట్రాక్టరు నాసిరకంగా చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే రహదారి పూర్తిగా బీటీ ఊడిపోయి గుంతలమయంగా మారిందని, అలాంటి రహదారిని పూర్తి స్థాయిలో నిర్మంచకుండా మరమ్మతుల పేరిట నిధులు మంజూరు చేయడం ఏమిటన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాసిరకం పనులు చేపడుతున్న సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లి, వెంకటేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జైలుశిక్ష

ఆత్మకూర్: మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తిని వనపర్తి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జైలు శిక్ష విధించారని ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మండలంలోని పిన్నంచర్లకు చెందిన తోకలి భీమన్నపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చామన్నారు. రెండు రోజులు జైలుశిక్ష విధించారని వివరించారు.

కొత్తకోట రూరల్: పట్టణ శివారులోని పాలెం చౌరస్తాలో ఆదివారం పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన ఇద్దరిని కోర్టులో హాజరుపర్చగా వారికి జడ్జి జైలు శిక్ష విధించారని ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న కానాయపల్లికి చెందిన జి.రాములు, పెబ్బేరు మండలం శేర్‌పల్లికి చెందిన ఆంజనేయులును వనపర్తి కోర్టులో హాజరుపర్చగా వనపర్తి సెకండ్ అడిషనల్ జేఎఫ్‌సీఎం, ఇన్‌చార్జ్ ఆత్మకూర్ జెఎఫ్‌సీఎం జడ్జి జానకి వారికి రెండు రోజులు జైలు శిక్ష విధించడంతో పాటు 20 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారన్నారు.

అమరచింత: డ్రంకెన్ డ్రైవ్‌లో 8 మంది పట్టుబడగా.. ఆత్మకూర్ ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ జానకి ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించారు. మూలమళ్ల గ్రామానికి చెందిన అశోక్, అమరచింతకు చెందిన ఖాసీం కు రెండు రోజుల జైలు శిక్ష విధించారన్నారు.

సీసీ కెమెరాలతో బహుళ ప్రయోజనాలు

అమరచింత: గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల కట్టడికి దోహదపడుతాయని ఎస్‌ఐ సురేష్ తెలిపారు. మండలంలోని నందిమళ్ల ఎక్స్‌రోడ్‌లో సోమవారం సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలతో పాటు ఆయా రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామంలోని నలుమూలల ఉంటే రాత్రి వేళల్లో అపరచిత వ్యక్తుల వల్ల కలిగే అనర్థాలను గుర్తించడమే కాకుండా చోరీలు, నేరాలను నియంత్రించే అవకాశం ఉందన్నారు. గ్రామ ప్రజలు కలిసి వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటిని పోలీస్ స్టేషన్ నుంచే మానిటరింగ్ చేస్తూ నేరాలు జరగకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కురుమన్న, మల్లారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులకు సకాలంలో ధాన్యం తరలించాలి



వీపనగండ్లలో ధాన్యం తరలింపును పరిశీలిస్తున్న తహసీల్దార్ వరలక్ష్మి

వీపనగండ్ల: రైతుల నుంచి సేకరించి ధాన్యాన్ని సకాలంలో గోదాంలు, రైస్ మిల్లులకు తరలించినప్పుడే రైతులకు అందాల్సిన డబ్బులు త్వరగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని సేకరించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, బుక్ కీపర్ రవీందర్, పలువురు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు

వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు అన్నారు. మండలంలోని వల్లభాపురం గ్రామంలో వారు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల అవసరాల మేరకు అన్ని వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సమైక్య సభ్యులు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, శివబ్బ, లక్ష్మి, సెంటర్ ఇన్‌చార్జ్ మధు పాల్గొన్నారు.

చిన్నంబావి: రైతులు దలారులను నమ్మి మోసపోవద్దని. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వెలగొండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. త్వరలోనే రైతుబంధు సాయాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ఈ నెల 28న సీఎం రేవంత్‌రెడ్డి కొల్లాపూర్ వస్తున్నారని, ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలకాలని కోరారు. కార్యక్రమంలో బీచుపల్లి యాదవ్, కోటేశ్వర్‌రెడ్డి, తేజారెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న, నాగరాజు, మహదేవ్‌గౌడ్, పుల్లయ్యశెట్టి, ఆంజనేయులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మధుమేహం నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పాన్‌గల్: మధుమేహం, అధిక రక్తపోటు వంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ తారశశాంక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. తరుచుగా విసర్జన చేయడం, మానసిక స్థితిలో మార్పు, కళ్లు మసకగా కనబడటం, బరువు తగ్గడం, ఎక్కువగా దాహం వేయడం, పుండ్లు నెమ్మదిగా నయమవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీంతో పాటు అధిక రక్తపోటు, తీవ్రమైన ఒత్తిడి సంభవిస్తాయని, చెమటలు పట్టడం, ఆందోళన, నిద్ర సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. రెగ్యూలర్‌గా రక్తపోటును వైద్యుడితో పరీక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సంతోషిదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభచాటిన విద్యార్థులకు అభినందన



కడుకుంట్ల పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ



గోప్లాపూర్‌లో..

పాన్‌గల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన 52వ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని గోప్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థిని భవాని 'ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యూనికేషన్' జూనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని సూర్యచంద్ర పాఠశాలలో నిర్వహించిన జిల్లా ఇన్‌స్పైర్ మనక్-54 ప్రదర్శనలో కడుకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. విపత్తుల నిర్వహణ అనే అంశం జూనియర్ విభాగంలో యాంటీ సూసైడ్ ఫ్యాన్ అనే ప్రదర్శనలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన అక్షయ, మీనాక్షి, పవన్‌కుమార్‌ను, సైన్స్ ఉపాధ్యాయులు బాలరాజు, రాజేంద్రబాబును ఎంఈఓ మదిలేటి అభినందించారు.

ఖిల్లాఘనపురం: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవల వనపర్తిలో జరిగిన 300 మీటర్లు, 50 మీటర్ల రన్నింగ్, స్టాండింగ్ బ్రాండ్ జంప్ పోటీల్లో విభాగాల్లో ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన ఎరుకలి తిరుతయ్య కుమారుడు ఎరుకలి మహేష్ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. కాంగ్రెస్ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం విద్యార్థి ఎరుకలి మహేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆగారం ప్రకాష్, సాయిచరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు

సాక్షి, నెట్‌వర్క్: కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వనపర్తి మండలంలోని పెద్దగూడెంలోని రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమరచింతలోని శ్రీకృష్ణనగర్‌లోని పురాతన శివాలయంలో పూజలు చేశారు. కొత్తకోట పట్టణంలోని అంబభవాని ఆలయం, శ్రీకోదండరామస్వామి ఆలయం, భక్తమార్కండేయస్వామి ఆలయం, కానాయపల్లి దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



పెద్దగూడెంలో శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



అమరచింతలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు



కన్యకాపరమేశ్వరి ఆలయంలో ..



దత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో..

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

ఎస్.రాజేందర్ గౌడ్, ACM - 9618066349
వనపర్తి — ఎ. గణేష్ కుమార్ - 91605 62261
కొత్తకోట / పెబ్బేర్ — ఇ. రాజశేఖర్ గౌడ్ - 97000 09392
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి — పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :

యాడ్స్ మేనేజర్ 9951602829
జబ్బర్ లాల్ : 9553955603